VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

విశాలాంధ్ర

4 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం. A 203

సంపుటి 11] విజయవాడ • 8 జనవరి 1962 సోమవారం • [సంచిక 274

File Copy
Dept of I & P R
Public R

చేనేత పరిశ్రమకు మరొక రక్షణ

హైదరాబాద్, జనవరి 7

చేనేత పరిశ్రమలో ఉపయోగించే డిజైన్లనూ, నమూనాలనూ మిల్లు బట్టల పరిశ్రమలో ఉపయోగించకుండా భారత ప్రభుత్వం ఒక శాసనం చేయ నిశ్చయించిందని, ఆంధ్ర లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ గారు నేడు తెలిపారు.

పశ్చిమ ఇరియన్ చుట్టూ ఇండొనీషియా సైనిక సన్నాహం

మకస్సార్, జనవరి 7

పశ్చిమ ఇరియన్ చుట్టూఉన్న సైనిక కేంద్రాలకు ఇండొనీషియా ప్రభుత్వం సైనిక దళాలను చేరవేసిందని, మకస్సార్‌కి వచ్చిన వారంటాయి. పశ్చిమ ఇరియన్ విముక్తి పోరాటానికి దక్షిణ సెలెబస్‌ద్వీపం, దాని ముఖ్యపట్టణం మకస్సార్ ప్రధాన కేంద్రములవుతాయని పోకర్నో ఇటీవల అన్నాడు

గోవా విముక్తివల్ల ఐరాస విచ్ఛిన్నమౌతుందనడం అర్థరహితం

పశ్చిమ రాజ్యాల విపరీత వ్యాఖ్యలకు కలకత్తాలో బర్మా ప్రధాని యూనూ ఖండన

ప్రతిపక్షంగా ఆంధ్ర, కేరళరాష్ట్రాల్లో కమ్యూనిస్టు పార్టీ జరిపిన కృషి

కాంగ్రెస్ నాయకుల కుయుక్తులకు శ్రీ మాకినేని బసవపున్నయ్యగారి జవాబు

(విశాలాంధ్ర విలేకరి)

బుచ్చిరెడ్డిపాలెం, జనవరి 6

ప్రతిపక్షంగా వచ్చి కమ్యూనిస్టు పార్టీ చేసేదేమిటంటూ కాంగ్రెసువారు కావించే ప్రచారానికి సమాధానమిస్తూ, రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ బసవపున్నయ్యగారు లోగడ ఆంధ్రలోను, నేడు కేరళలోను ప్రతిపక్ష స్థానంలోవుండి కమ్యూనిస్టు పార్టీ జరిపిన కృషిని ఉటంకించారు ప్రతిపక్షంగా వచ్చినా కూడాఎంతో కృషిచేయ వీలున్నదని వివరిస్తూ, ఆయన కాంగ్రెసు నాయకుల కుయుక్తులను ఖండించారు

నెల్లూరు జిల్లాలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాకినేని బసవపున్నయ్యగారి పర్యటన సందర్భంలో ఇక్కడ మొన్న ఏర్పరచిన పార్టీ సాను భూతిపరుల, సభ్యుల సమావేశంలో 400 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

దువ్వూరు, బుచ్చిరెడ్డిపాలెం తీర్థాలలోని వంగల్లు, పొతూరు, దామరమడుగు, సంగం, ఒద్దేరు, రేబాల, మినగల్లు మొదలగు 25 గ్రామాలనుంచి పార్టీ కార్యకర్తలు వచ్చారు.

ఈ నియోజకవర్గంనుంచి కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ స్వర్ణపేకయ్యగారు పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి యింకా నిర్ణయంకాక తర్జనభర్జన పడుతున్నారు.

కమ్యూనిస్టుపార్టీ ప్రతిపక్షంలో ఉండి ఏమిచేయగలుగుతుంది అనే కాంగ్రెస్ ప్రచారానికి జవాబిస్తూ శ్రీ బసవపున్నయ్యగారు, 1952 నుంచి ప్రకాశం మంత్రి వర్గం పడిపోయే వరకూ ప్రతిపక్షంలో 40 మంది మాత్రమేవున్నా కమ్యూనిస్టుపార్టీ ఏమి చేయ గలిగిందో కాంగ్రెస్ నాయకులు మరచిపోకచ్చుగాని, ప్రజలు మరచి పోలేదని అన్నారు.

అలాగే ఈ రోజున కేరళలో కమ్యూనిస్టులు 30 మంది మాత్రమే వుండి అక్కడ చేస్తున్న కృషిని వివరించారు.

ఆయన యిలా అన్నారు :

"కేరళ అపవిత్ర కూటమి పాపం మండి బ్రద్దలైంది. ముస్లింలీగ్ వారిని ఏరు దాటించాకా ఓడమల్లయ్య, ఏరు దాటిం తర్వాత బోడిమల్లయ్య అనే రీతిగా బయటకు గెంటివేశారు అయినా ఇంకా అక్కడక్కడ అలాగే సాగుతున్నాయి. కేథలిక్ మంత్రుల మీద నాయర్ మంత్రులు, నాయర్ మంత్రులమీద క్రిస్టియన్ మంత్రులు, కాంగ్రెసు మీద ప్రజా సోషలిస్టులు, ప్రజా సోషలిస్టులమీద కాంగ్రెసు మంత్రులు, ఒకరిమీద ఒకరు చార్జి షీట్లు తయారుచేసి నంబూద్రిపాద్ వద్దకు పట్టుకువస్తున్నారు ఈ రోజున నంబూద్రిపాద్ వద్ద కేరళ మంత్రుల భాగోతం అంతా వివరంగా వుంది. అందుకనే ఉన్నతస్థాయిలో విచారణ జేస్తే, తాను సాక్ష్యాలతో సహా నిరూపిస్తానని సవాల్ ఆయన చేశాడు ఈ రోజున తానుపిర్యే మంత్రి వర్గం తుమ్మితే వూడిపోయే మనుష్యవ్యవహారంగావుంది

కర్షకసంఘం పోరాటం ప్రారంభిస్తే కమ్యూనిస్టుపార్టీ బలపడింది. అణచి పారవేస్తామని పెద్ద కబుర్లు చెప్పారు. కాని ఈ రోజున పశ్చిమ కమ్యూనిస్టు వ్యతిరేక ఫ్రంటు కడక్కడ నుంచి కేథలిక్ కాంగ్రెసు వారిలో సహా అంతా సత్యాగ్రహం ప్రారంభించారు.

కాబట్టి నీట్లు తక్కువ పున్నంత మాత్రాన ఏమీ చేయలేరనే ప్రచారం పసలేని ప్రచారం" అని అన్నారు.

అనేకోజు సాయంత్రం అనే నియోజకవర్గంలోని అల్లూరులో జరిగిన పార్టీ సభ్యుల, సానుభూతిపరుల సభలో కూడా శ్రీ బసవపున్నయ్యగారు ప్రసంగించారు.

ఎన్నికలనిధికి అభ్యర్థన చేసినకే తడవుగా రెండు సభల్లో రు 1100 లు వాగ్దానాలు వచ్చాయి

'బెదరింపులను ఖాతరు చేయకండి'

హరిజనులకు శ్రీ బసవపున్నయ్యగారి హామీ

సింగరాయకొండ, జనవరి 5

"మాకు ఓటివ్వకపోతే ఏంచేస్తారో చూడమని హరిజనులను యీ జిల్లా కాంగ్రెసు నాయకులు బెదిరిస్తున్నారట. 1955 ఎన్నికల్లో అనేక జిల్లాలలో మాటికి 40 మందిదాకా మాకు ఓటు చేశారు. వారిని ఏమిచేశారు? ఏమీ చేయలేదు. అలా చేసే పరిస్థితిలో కాంగ్రెసు లేదు" అని రాష్ట్రకమ్యూనిస్టు నాయకులు శ్రీ మాకినేని బసవపున్నయ్యగారు ఉద్ఘాటించారు.

ఇక్కడకు మూడుమైళ్ళ దూరాన వున్న పాకలగ్రామంలో ఉదయం జరిగిన బహిరంగసభలో కొండపి నియోజకవర్గంలో శ్రీ బసవపున్నయ్యగారి పర్యటన ప్రారంభమైంది. ఈ జిల్లాలో ఆయన పర్యటనలో ఇది నాల్గవరోజు.

1955 నాటి కాంగ్రెసు నేడు లేదని, దాని నుంచి అనేక గ్రూపులు అనేక పార్టీలుగా చీలి బయటకు పోయాయని, మి గతా కాంగ్రెసు పార్టీలో కూడా గత రెండుసంవత్సరాలుగా ఒకటి కాళ్లుపట్టుకు మరొకడు క్రిందకు లాగివేసే కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పున్నారని, ఇలాంటి పార్టీ ఎవరినో ఏమీ చేస్తానని బెదిరించటం వట్టి కాటాకు చప్పుళ్లు మాత్రమేనని శ్రీ బసవపున్నయ్యగారు వివరించారు.

ఆ తర్వాత కరేడు గ్రామంలో జరిగిన గ్రూపు సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలోని భూ స్వామ్య శక్తులు, ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు మాకుముడిగా పేదప్రజలమీద దాడి చేసే రోజులు ఇవి కావు అన్నారు 1955 లో కమ్యూనిస్టు పార్టీని ఎదుర్కొనేశక్తి ఏ ఒక్కరికీ లేక అందరూ కాపాడుకొని మనమీద దాడిసాగించినోళ్లను బందెలదొడ్లలో పెట్టిన పరిస్థితులు ఈరోజున లేవని, బాళ్ళంతా ఎవరిపొయ్యి, ఎవరిదుకాణం వారు చేరే పెట్టుకొన్నారని తెలిపారు.

"నిజానికి ఈ భూస్వామ్య దుష్ట పరిపాలనను ఎదుర్కొనటానికి ఇంత కన్నా చక్కని అవకాశం పేదప్రజలకు మళ్ళీ రాబోదు భయంలేకుండా కమ్యూనిస్టు అభ్యర్థులకు వోటు చేయండి" మని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ బసవపున్నయ్యగారు రాత్రి కొండపి, పైడిపాడు గ్రామాల్లో జరిగిన బహిరంగసభల్లో కూడా ఉపన్యసించారు.

ఎకరం లిస్తామని, బంజర్లకు పట్టా లిస్తామని, రోడ్లు వేస్తామని కాంగ్రెసు వారు పెడుతున్న ఆశలను, పేర్కొన్న ఆపదమ్రింగుక్కులను సమర్థవంతంగా హెచ్చరించారు ప్రభుత్వంలోకి రాకముందు, వచ్చిన తర్వాత కూడా ఎన్ని వాగ్దానాలు చేశారో, ఎన్ని కొరకేరాయో మీమీ గ్రామాల్లో, తాలూకాల్లోనే ఒకసారి వెనక్కుతిరిగి చూచుకొంటే మీకే ఆ విషయం తెలుస్తుందని ఆయన అన్నారు.

గత 15 సంవత్సరాలుగా ప్రజలకు ముఖ్యసమస్యలైన భూమి,ధరలపెరుగుదల, బంజర్లు, పారిశ్రామికీకరణ విషయాల్లో ఎలా విఫలమైందీవివరించారు.

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ రాని వెంకయ్యకే వోటువేసి గెలిపించమని విజ్ఞప్తి చేశారు

పైడిపాడులో సభానంతరం రామకోటేశ్వర దళంచే సీతారామరాజు బుర్రకథ చెప్పబడింది.

ఈ సభ లన్నింటిలో రు వేల మంది జనం పాల్గొన్నారు.

పాపం! వృద్ధాప్యంలో ఎంత భారం?

విజయవాడలో వైజ్ఞానిక ప్రదర్శన

రాష్ట్ర కమ్యూనిస్టు దళంచే

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జనవరి 7

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి అధ్వర్యాన శిక్షణ పొందిన వైజ్ఞానికదళం తన మొట్టమొదటి వైజ్ఞానిక కార్యక్రమాలను గతరాత్రి ఇక్కడ శ్రీ వేణుగోపాలచౌకవద్ద ప్రదర్శించింది

ఈ ప్రదర్శనలను విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి ఏర్పాటు చేసింది.

పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి. వెంకటేశ్వరరావుగారు సభికులకు స్వాగతం చెప్పారు. ఆ సందర్భంలో ఏర్పాటైన సభకు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి, విజయవాడ ఉత్తర నియోజకవర్గ అభ్యర్థి అయిన శ్రీ టి పోతరాజుగారు అధ్యక్షత వహించారు.

అనేకసందర్భంలో రిక్షా కార్మిక వర్కర్సు యూనియన్ పతాకాన్ని యూనియన్ అధ్యక్షులు శ్రీ గొట్టేటి కొండలరావుగారు ఆవిష్కరించారు

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి వైజ్ఞానిక దళం ప్రదర్శించబోతున్న వైజ్ఞానిక కార్యక్రమాలను పరిచయంచేస్తూ తెలిపింది.

ఈ సూచనను తిరస్కరించడం, విరాసతో సహకరించేందుకు ప్రభుత్వ నిరాకరణకు మరొక నిదర్శనమని అన్నది.

ఈవిషయమై కాలిఫోర్నియా(రోడీషియా రాజధాని)లో నిర్ణయం జరగేందుకు అవకాశం ఇవ్వడం తెలివితక్కువని కూడా అన్నది.

రోడీషియా సమాఖ్య విరాస సభ్యదేశంకాదు. అదేకాక విదేశాంగ వ్యవహారాలను బ్రిటిష్ ప్రభుత్వమే నిర్వహిస్తుంది.

విరాస తనభిదారుల విషయమై రోడీషియా ప్రభుత్వం అవలంబించిన వైఖరి ఫలితంగా, బ్రిటిష్ రోడీషియాల పరస్పర సంబంధాలు చెడవచ్చునని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

యుథాంట్ ప్రతిపాదనను నిరాకరిస్తూ రోడీషియా ప్రభుత్వమందుగా బ్రిటిష్‌కు తెలియచేయకుండానే ప్రకటించేసిందనీ, బ్రిటిష్ ప్రభుత్వం అందుకు సిద్ధంగాకూడా లేదనీ వారంటున్నారు.

రోడీషియాలో శ్వేతజాతి కిరాయి సేన సమాయత్తం

కాటంగాలోని ఐరాస సైన్యంపై దాడికని ద. ఆఫ్రికా పత్రిక వెల్లడి

జోహాన్స్‌బర్గ్, జనవరి 7

రోడీషియాలో కాటంగా సరిహద్దు వద్ద వేయిమంది శ్వేతజాతి సైనికులు, కాటంగాలోని విరాస సైన్యంపై దాడి చేయడానికి సమాయత్త మవుతున్నారని జోహాన్స్‌బర్గులోని 'సండేటైమ్స్' అనే పత్రిక నేడు బయటపెట్టింది.

ఈ తెల్ల సైన్యం కాటంగాలో పోంబే సైన్యం పక్షాన, బహుశా పశ్చిమవారంగానే బోర్యం కలిగించుతుందని కూడా ఈ పత్రిక రాసింది.

కాటంగా నుండి ఇటీవల విరాస అధికారులు వెళ్ళగొట్టిన తెల్లజాతి కిరాయి సైనికులు చాలమంది ఈ శ్వేత సైన్యంలో ఉన్నారనీ, కాటంగా నుండి ఇటీవలి మాసాల్లో పారిపోయిన తెల్లజాన్లు కూడా చాలమంది ఉన్నారనీ తెలిపింది

అంతేకాకుండా, ఆల్జీరియాలోని ఫ్రెంచి సైనికులు కూడా కొందరీ సైన్యంలో చేరారని తెలిపింది. ఈ తెల్ల సేనకు ఒక యుద్ధవిమానం కూడా ఉందన్నది. ప్రాన్స్‌లోనూ, స్పెయిన్‌లోనూ కొన్ని ఆయుధాలు ఈ సైన్యానికున్నాయని చెల్లడిచేసింది.

బ్రిటిష్ ప్రభుత్వంపై లేబరుపార్టీ విమర్శ

రోడీషియాలో ఐరాస తనిఖీదారులనియామకాన్ని నిరాకరించినందుకు

లండన్, జనవరి 5

రోడీషియా సమాఖ్యలోని కీలక స్థానాల్లో విరాస తనిఖీదారులను నియమించాలని యుథాంట్ పంపిన సూచనకు బ్రిటిష్ ప్రభుత్వం వెంటనే అంగీకరించడంకుదుకు బ్రిటిష్ లేబరుపార్టీ తన విచారాన్ని ప్రకటించింది.

రోడీషియానుండి కాటంగా కు కిరాయి సైనికులు, అదనపు ఆయుధాలు అందుతున్నాయని కాటంగా నుండి రోడీషియా నుండీ కూడా వార్తలు వెలువడ్డాయనీ, వీనిని బట్టి చూస్తే యుథాంట్ చేసిన సూచన సరియైనదే అనీ, లేబరుపార్టీ తన ప్రకటనలో

భారత చైనాల సరిహద్దుతగాదా పరిష్కారం కాగలదని దృఢవిశ్వాసం

కలకత్తా, జనవరి 7

గోవావిముక్తికై భారత దేశం తీసుకొన్న చర్య ఐరాస విచ్ఛిన్నానికి దారితీస్తుందన్న పశ్చిమ రాజ్యాల అభిప్రాయాలను బర్మా ప్రధాని యూనూ నేడిక్కడ ఖండించారు

భారత-చైనాల మధ్యనున్న సరిహద్దు తగాదా ఖచ్చితంగా పరిష్కార మౌతుందని చైనాతో బర్మాకుగల అనుభవం దృష్ట్యా చెబుతున్నానని కూడా యూనూ స్పష్టంచేశారు.

నేపాల్ పర్యటనకై బయలుదేరి యూనూ ఇక్కడ దమ్ దమ్ విమానాశ్రయంలో ఆగినప్పుడు పత్రికా విలేకరులడిగిన ప్రశ్నలకు జవాబు చెబుతూ పై విషయాలను యూనూ తెలియజేశారు.

గోవాపై భారత చర్య ఐరాస సంస్థ పతనానికి నాంది అన్న పశ్చిమరాజ్యాల వ్యాఖ్యానంతో అంగీకరిస్తారా అన్న ప్రశ్నకు "అంగీకరించను" అని యూనూ జవాబిచ్చారు.

భారతదేశంలో గోవా అంతర్భాగం మాత్రమేనని యూనూ స్పష్టం చేస్తూ గోవా విముక్తికి భారతదేశం తీసుకొన్న చర్యలను తన ప్రభుత్వం బలపరుస్తున్నదని బర్మా ప్రధాని విదితం చేశారు

ప్రస్తుతం జైల్లోవున్న నేపాల్ మాజీ ప్రధాని బి పి కొయిరాలా విషయమై నేపాల్ రాజుతో తనంతటతానుగా చర్చలనుతీసుకొనిరాబోవడంలేదనియూనూ తెలియజేశారు. అదినేపాల్ ఆంతరంగిక సమస్యగనుక ఆవిషయంలో ఇతరులు జోక్యం కలిగించుకోరాదని ఆయన చెప్పారు.

"కొయిరాలా విడుదల శాశ్వతమని బర్మాలో కొందరు సోషలిస్టులు కోరుకొంటున్నారు. వారి తరఫున నన్ను ఆ సమస్యపైన నేపాల్ రాజుతో సంప్రతించ కలసిందిగా కూడ నన్ను కోరారు. కాని నేనుగా చర్చలు ప్రారంభించలేను. ఆ విషయంపైన నే నేపాల్ రాజు ఏమైనాచెలిసేలాంటాను" అని యూనూ అన్నారు.

చైనా - బర్మా సరిహద్దు వివాదం పరిష్కరించుకొనడంలో చైనాతో తనకుగల అనుభవం దృష్ట్యా భారత-చైనా సరిహద్దు సమస్య పరిష్కారమౌతుందా అన్న ప్రశ్నకు ఆ సమస్య తప్పని సరిగా పరిష్కారమౌతుందనే నాను భావిస్తున్నానని యూనూ స్పష్టపరిచారు.

విమానాశ్రయంవద్ద కొంతసేపు ఆగిం తర్వాత పెంటనే శాస్త్రిందూకు యూనూ బయలుదేరిపోయారు. ఆయన వెంట ఆయన సతీమణి, కూతురు, తదితర అధికారులున్నారు

నేపాల్‌లో ఐదురోజులు గడిపిన తర్వాత మళ్ళీ యూనూ ఢిల్లీకివస్తారు. అక్కడనుండి ప్రధాని నెహ్రూతో సహా బెంగళూరు వెళ్తారు బెంగళూరు నుండూ విశ్వవిద్యాలయంలో యూనూ ప్రసంగిస్తారు.

మలనాడ్ కర్షక సంఘ సత్యాగ్రహం

ఇంకా ఉధృతంగా కొనసాగించాలని కేంద్రకమిటీ నిర్ణయం

ఎర్నాకులం, జనవరి 7

కేరళ రాష్ట్రంలోని వివిధ జిల్లా కేంద్రాల్లోని కాంగ్రెసు, (ప్రజాసోషలిస్టుపార్టీల కార్యాలయాల యెదుట, రాష్ట్ర) పార్టీ కార్యాలయాల యెదుట సాగిస్తూన్న సత్యాగ్రహాన్ని మరింత ఉధృతంగా కొనసాగించాలని మలనాడ్ కర్షకసంఘం గతరాత్రి నిర్ణయించుకొన్నది,

జనవరి 9 వ తేదీ నుండి అలెప్పీ, క్విలన్ లలోకూడా సత్యాగ్రహోద్యమాన్ని విస్తరింపజేయాలని ఈ సంఘం నిర్ణయించుకొన్నది.

ఈ నిర్ణయాన్ని గతరాత్రి ఇక్కడ సమావేశమైన మలనాడ్ కర్షక సంఘ కేంద్ర కార్యవర్గం తీసుకొన్నది.

రైతులకోర్కెలను రాష్ట్రప్రభుత్వం అంగీకరించేట్టుగా, కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీలు ఒత్తిడి తీసుకొనిరాలనికోరుతూ మలనాడ్ కర్షక సంఘం జనవరి 1 వ తేదీ నుండి ఈ సత్యాగ్రహం ప్రారంభించిన విషయం పాఠకులకు విదితమే

గత రాత్రి జరిగిన సమావేశానికి ఫాదర్ వడక్కన్ కూడ ప్రత్యేకాహ్వానితులుగా వెళ్లారు.

రైతుల సమస్యలపైన గత శుక్రవారంనాడు రాష్ట్ర హోం మంత్రి శ్రీ పి టి. చాకోతో తాను జరిపిన సంప్రతింపుల వివరాలు క్లుప్తంగా కమిటీకి నివేదించారు.

"రైతులకోర్కెలు రాజకీయ సంబంధమైనవి కావు. అందువల్ల వాటిపట్ల తాను గతంలో చేసినవాగ్దానాలకు అనుగుణంగా ప్రభుత్వం ఆచరిస్తేకే తప్ప అంతరరహా ఆందోళనను విరమించే ప్రశ్నలేద"ని మలనాడ్ కర్షక సంఘం అధ్యక్షులు శ్రీ జాన్ మంజారన్ తెలిపింది.

ఈ సూచనను తిరస్కరించడం, విరాసతో సహకరించేందుకు ప్రభుత్వ నిరాకరణకు మరొక నిదర్శనమని అన్నది.

ఈవిషయమై కాలిఫోర్నియా(రోడీషియా రాజధాని)లో నిర్ణయం జరగేందుకు అవకాశం ఇవ్వడం తెలివితక్కువని కూడా అన్నది.

రోడీషియా సమాఖ్య విరాస సభ్యదేశంకాదు. అదేకాక విదేశాంగ వ్యవహారాలను బ్రిటిష్ ప్రభుత్వమే నిర్వహిస్తుంది.

విరాస తనిఖీదారుల విషయమై రోడీషియా ప్రభుత్వం అవలంబించిన వైఖరి ఫలితంగా, బ్రిటిష్ రోడీషియాల పరస్పర సంబంధాలు చెడవచ్చునని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

యుథాంట్ ప్రతిపాదనను నిరాకరిస్తూ రోడీషియా ప్రభుత్వమందుగా బ్రిటిష్‌కు తెలియచేయకుండానే ప్రకటించేసిందనీ, బ్రిటిష్ ప్రభుత్వం అందుకు సిద్ధంగాకూడా లేదనీ వారంటున్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలు

అనంతరం శ్రీ సుందర సత్యనారాయణగారు రచించిన "చచ్చిందెవరు?" అనే నాటికను, "అనలేకరండి మీరు?" అనే మంత్రి-ఓటరు గేయ కల్పనను, శ్రీ మాచినేని వెంకటేశ్వరరావుగారు రచించిన "నిజరూపాలు" అనే అర్థమూగ నాటికను రాష్ట్ర కమ్యూనిస్టు సమితి వైజ్ఞానికదళంవారు ప్రదర్శించారు.

బంజరు సమస్యపైన వ్యవసాయ కార్మికుల పోరాటం, భూస్వాముల వారిపైన ఎంతటి హింసాకాండకు తలపడుతున్నారో వివరించే "అసుర యోధుడు" బుర్రకథను ప్రఖ్యాత ప్రసాద్ దళంవారు చెప్పారు. "అసుర యోధుడు" బుర్రకథను కూడా శ్రీ సుందర సత్యనారాయణగారే రచించారు

నాటికలకు, గేయ కల్పనకు దర్శకత్వం శ్రీ మాచినేని వెంకటేశ్వరరావుగారు నిర్వహించారు. సంగీత దర్శకత్వాన్ని ఆచార్యశ్రీ నిర్వహించారు

కార్యక్రమమంతా మూడు గేకలకు రాత్రి 12 గంటలైంది. అయినప్పటికీ హాజరైన జాలుగైదువేలమంది ప్రజలూ చలికి, మంచుకూ లెక్కచేయకుండా అతి నిశ్శబ్దంగా కూర్చున్నారు.

డచ్చి-ఇండొనీషియా సంప్రతింపులు: సోకర్నో షరతు

బిరాస, జనవరి 6

పశ్చిమ ఇరియన్‌పై ఇండొనీషియా సార్వభౌమాధికారాన్నిగుర్తించే ప్రాతిపదికపైన మాత్రమే డచ్చి (హాలెండు) ప్రభుత్వంతో సంప్రతింపులకు ఇండొనీషియా సమ్మతించగలదని, ఇండొనీషియా అధ్యక్షుడు డాక్టరు సోకర్నో, బిరాస ప్రధాన కార్యదర్శి యుథాంట్‌కు తెలియజేశారని, బిరాసలో ఇండొనీషియా ప్రతినిధివర్గ సభ్యులొకరు పత్రికా విలేకరులకు తెలిపారు.

ఇటువంటి సంప్రతింపులకు ఇప్పటికే అవకాశం ఉందని కూడా సోకర్నో తన సందేశంలో స్పష్టం చేశారు.

పశ్చిమ ఇరియన్ సమస్యను సంప్రతింపులద్వారానే పరిష్కరించుకోడానికి ప్రయత్నించవలసిందిగా యుథాంట్ ఇండొనీషియా, హాలెండు ప్రభుత్వాలకు ఇటీవల విజ్ఞప్తులను పంపాడు. దానికి జవాబుగానే సోకర్నో ఈ సందేశం పంపాడు.

బిరాసలోని డచ్చి, ఇండొనీషియా ప్రతినిధులతో కూడా యుథాంట్ ఇటీవల విడివిడిగా సమావేశాలు జరిపాడు. ఈ సంభాషణల వివరాలను ఒకటుపెట్టబడ్డని ఆయనతుదిగా పత్రికా విలేకరులు కూడా. డచ్చి, ఇండొనీషియా సంప్రతింపులు బిరాస కార్యాలయంలో తనఅధ్యక్షతన జరగాలనేది యుథాంట్ అభిలాషగా కనబడుతోంది.

సోకర్నో సందేశాన్ని ఇండొనీషియా ప్రతినిధివర్గ సభ్యుడు లాపిలస్, యుథాంట్‌కి ముఖతా వినిపించారు.

డచ్చివారి వైఖరి

ఆంస్టర్డామ్, జనవరి 6

పశ్చిమఇరియన్ కాత్కాలికంగా కొంతకాలం బిరాస పాలనకిందనుండాలా

(మిగత 8 వ పేజీ 6 వ కాలం)

బెంగుళూరు క్రికెట్ పోటీ

దక్షిణమండలం జట్టుచే 132 పరుగులు

బెంగుళూరు, జనవరి 7

నిన్న ఇక్కడప్రారంభమైన క్రికెట్ పోటీలో మొదటి ఇన్నింగ్స్‌లో నేడు దక్షిణ మండలం జట్టు భోజన విరామ కాలం తర్వాత కొంతసేపటికి 132 పరుగులు చేసి పూర్తిగా ఔట్ అయిపోయింది.

నిన్న ప్రారంభించిన మొదటి ఇన్నింగ్స్‌లో ఎం సి సి జట్టు 198 పరుగులు చేసి ఆల్ ఔట్ అయింది.

తర్వాత రెండవ ఇన్నింగ్స్‌లో టీ విరామసమయానికి 1 వికెట్టు నష్టానికి ఎం సి సి జట్టు 78 పరుగులుచేసింది.

ఈ పోటీ నేడటితో ముగుస్తుంది.

చెప్పాడు

నిప్పులతో కూడిన లాండ్ టెటిలో మొంటు కమిషన్‌ను నియమించాలని ప్రభుత్వాన్ని శ్రీ మంజూరన్ డిమాండ్ చేశారు. ఆ కమిషన్ రైతుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి కౌలుదార్ల శేషభూమి, వారికి పునరావాసం, నష్టపరిహార పోర్యం కల్పించడంలాంటి సమస్యలను పరిష్కరించేందుకు కూడ సలహాచేయాలని శ్రీ మంజూరన్ చెప్పారు.

కేరళ భూ సంస్కరణల చిల్లుకు అనుకూల పరిచినందువల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయనీ, వాటిని పరిష్కరించ కలసిన అవసరమున్నదనీ కూడా శ్రీ మంజూరన్ వ్యక్తపరచారు.

ప్లవనామ సంవత్సరం
పుష్య శుద్ధ విదియ ప 12-15
శ్రవణం రా 8-37

విశాలాంధ్ర

సోమవారం 8-1-1962

"మంత్రాలకు చింతకాయలు రాలవు" : కాంగ్రెసు అధ్యక్షుడి

కబుర్లతో సోషలిజం ఊడిపడదు

పదిహేనేళ్ళ పరిపాలనలో సాధించిందికొద్ది, సాగించే ప్రచారం మాత్రం కొండంత

పాట్నా కాంగ్రెసు మహాసభ అధ్యక్షోపన్యాసంపై విమర్శ

కాంగ్రెసు అధ్యక్షుడు పూర్తిగా తన ప్రసంగాన్ని అల్లరిలో చదవలేకపోయారు అయినా అది పత్రికలలో కొరతలేకుండా ఛాపబడ్డది అలాగే లోకంలో కాంగ్రెసు చేసిన జాగ్రత్తలేవీ వెలవేరలేదు. కాని అన్నీ పూర్తయినట్లే సాగింది శ్రీ సంజీవరెడ్డిగారి అధ్యక్షోపన్యాసం

ఇది ప్రభుత్వ కార్యాలయాలతయారుచేసిన అంకెల పట్టికను వల్లించి స్వంత డబ్బా కొట్టుకున్నట్లున్నదని ఒక ఆంగ్ల దినపత్రిక వ్రాసింది. ఇది ఎన్నికలలోనం గ్రామీణ వ్యాసం వంటి ఉపన్యాసం అని మరో దినపత్రిక చిత్రించింది "ఇందులో ఏ ఒక్క విషయంలోనూ కొత్త ఏమీ లేదు పంచవర్ష ప్రణాళికా ప్రసంగంమాదిరిగా వుంది" అని ఇంకొక దినపత్రిక.

కాంగ్రెసేతరులకు కేరళలో జరిగిన దన్నీ కాంగ్రెసే చేసినట్లు లెక్క! అయితే ఇంతకూ చేసింది మేమిటి? చెప్పిందేమిటి?

ఈ 14 సంవత్సరాలకూ కేరళ ప్రజలందరనీ ఉత్సాహపరిచిం పిక్కటిల్లేలా మనుష్యుని అని అధ్యక్షులవారన్నారు అందులో అసత్యం ఏమీలేదు కాని దాన్ని కాంగ్రెసుకే ఆపాదించుకుంటే అది, అవాస్తవం కేరళలోనూ ఉత్సాహపడగలిగిన యీ చర్యను తీసుకోవడానికి అధికారం చేతనున్న పార్టీ అనుకూల ఇన్నేళ్ళు ఎందుకు తీసుకోలేకపోయి వచ్చింది అన్న ప్రశ్నే రాకతప్పదు

"కరిమింగిన వెలగకాయలు"

అయినా అధ్యక్షులవారు మరొక విషయాన్ని యీ విషయంతో పాటు కెల్లడించారు అందుకు ధన్యవాదాలు 14 సంవత్సరాల పరిపాలనలో విశాల ప్రజానీకాన్ని కదిలించగల ఏ కార్యక్రమాన్నీ నిర్వహించలేదు అది సత్యం

దేన్నుబట్టి? అమిటి? ఇమిటి? జమీందారీ విధానాన్ని రద్దుచేయలేదా? సంస్థానాలనురద్దు చేయలేదా? భాషా ప్రయుక్త రాష్ట్రాలను ఏర్పరచలేదా? కనుకాల గరిష్ఠ పరిమితి పెట్టలేదా? అనేక సరిత్సులను జాతీయంచేసి, పబ్లిక్ రంగాన్ని పెంపొందించలేదా? అని అడగవచ్చు నిజమే చేసినమాట కాని అవి ప్రజలను ఆనందపరచగలిగినట్లు జరగలేదు

జమీందారీ విధానాన్ని రద్దుచేయడానికి కారణమైనంత నష్టపరిహారమిచ్చి, ఆ బండను రైతాంగం నెత్తినిరుద్దారు. పైగా చాలా సందర్భాల్లో అనాటి కంటే పన్నుల భారం పెరిగింది

సంస్థానాలను రద్దుచేసినా సంస్థానాధీశులకు పండిత నెహ్రూ అంగీకరించినట్లు ఇంతగా ధారణం ఇచ్చి పోషించినదారు ప్రపంచంలో ఎవరూ లేరు మహాఅయితే నెహ్రూగారే పెల విచ్చినట్లు రు 50లక్షల నుండి 40 లక్షలకుమాత్రం వారిఆదాయాలు తగ్గాయి అదీ భరణానికి సంబంధించినంతవరకే ఇతరత్రా పెనకటికంటె వాళ్ళ ఆస్తులూ, ఆదాయాలూ పెరిగినట్లే అనేక ఉదాహరణలున్నాయి

భాషాప్రయుక్త రాష్ట్రాల విషయమా! ప్రజల రక్తం వీధుల్లో ప్రవహించకుండానో, కొన్ని ప్రాణాలు బలికాకుండానో ప్రభుత్వం తనకు తానుగా ఘనంచిదని గుర్తించిశేసిన విభజనఒక్కటీలేదు. పైగా అది లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని వ్యతిరేకించిన శ్రీ సంజీవ రెడ్డికి 'ఒరిజినాలిటి' ప్రకోపించగా కాంగ్రెసు అధ్యక్షుడుగా ఆకితీర్చుకున్నట్లు మళ్ళీ భాషాప్రయుక్త రాష్ట్రాలనే తెరచాటుగా మాట్లాడారు.

పోతే కనుకాలకు గరిష్ఠ పరిమితులు పెట్టడమా? అని కరిమింగిన వెలగకాయలవలె వెలుపలికి వచ్చాయి.

ప్రభుత్వరంగం ప్రజాస్వామిక పద్ధతిని నిర్వహించబడటంలేదు కార్మికులకు సంబంధించినంతవరకు పరుగులు రంగానికి చెప్పేనీతులను ప్రభుత్వాలే అనుసరించడంలేదు. ఇక కార్మికులకు జీతం పెంచమంటున్న వారి ఆందోళనపట్ల ప్రభుత్వం ఇప్పటికే చాలా జాప్యంచేసింది మొన్నటిప్రభుత్వ ప్రకటన తర్వాత కూడా గ్రామోద్యోగులను అసంతృప్తి, అనుమానమూ వేధిస్తూనే వున్నట్టు స్పష్టంగా కన్పడుతోంది, అంచేత ప్రభుత్వం తక్షణం న్యాయమైన జీతాలస్కేళ్ళను నిర్ణయించి ప్రకటించటం అవసరం

క్రాంగ్రెసు అధ్యక్షుడు పూర్తిగా తన ప్రసంగాన్ని అల్లరిలో చదవలేకపోయారు అయినా అది పత్రికలలో కొరతలేకుండా ఛాపబడ్డది అలాగే కేరళలో కాంగ్రెసు చేసిన జాగ్రత్తలేవీ వెలవేరలేదు. కాని అన్నీ పూర్తయినట్లే సాగింది శ్రీ సంజీవరెడ్డిగారి అధ్యక్షోపన్యాసం

ఇది ప్రభుత్వ కార్యాలయాలతయారుచేసిన అంకెల పట్టికను వల్లించి స్వంత డబ్బా కొట్టుకున్నట్లున్నదని ఒక ఆంగ్ల దినపత్రిక వ్రాసింది. ఇది ఎన్నికలలోనం గ్రామీణ వ్యాసం వంటి ఉపన్యాసం అని మరో దినపత్రిక చిత్రించింది "ఇందులో ఏ ఒక్క విషయంలోనూ కొత్త ఏమీ లేదు పంచవర్ష ప్రణాళికా ప్రసంగంమాదిరిగా వుంది" అని ఇంకొక దినపత్రిక.

కాంగ్రెసేతరులకు కేరళలో జరిగిన దన్నీ కాంగ్రెసే చేసినట్లు లెక్క! అయితే ఇంతకూ చేసింది మేమిటి? చెప్పిందేమిటి?

ఈ 14 సంవత్సరాలకూ కేరళ ప్రజలందరనీ ఉత్సాహపరిచిం పిక్కటిల్లేలా మనుష్యుని అని అధ్యక్షులవారన్నారు అందులో అసత్యం ఏమీలేదు కాని దాన్ని కాంగ్రెసుకే ఆపాదించుకుంటే అది, అవాస్తవం కేరళలోనూ ఉత్సాహపడగలిగిన యీ చర్యను తీసుకోవడానికి అధికారం చేతనున్న పార్టీ అనుకూల ఇన్నేళ్ళు ఎందుకు తీసుకోలేకపోయి వచ్చింది అన్న ప్రశ్నే రాకతప్పదు

"కరిమింగిన వెలగకాయలు"

అయినా అధ్యక్షులవారు మరొక విషయాన్ని యీ విషయంతో పాటు కెల్లడించారు అందుకు ధన్యవాదాలు 14 సంవత్సరాల పరిపాలనలో విశాల ప్రజానీకాన్ని కదిలించగల ఏ కార్యక్రమాన్నీ నిర్వహించలేదు అది సత్యం

దేన్నుబట్టి? అమిటి? ఇమిటి? జమీందారీ విధానాన్ని రద్దుచేయలేదా? సంస్థానాలనురద్దు చేయలేదా? భాషా ప్రయుక్త రాష్ట్రాలను ఏర్పరచలేదా? కనుకాల గరిష్ఠ పరిమితి పెట్టలేదా? అనేక సరిత్సులను జాతీయంచేసి, పబ్లిక్ రంగాన్ని పెంపొందించలేదా? అని అడగవచ్చు నిజమే చేసినమాట కాని అవి ప్రజలను ఆనందపరచగలిగినట్లు జరగలేదు

జమీందారీ విధానాన్ని రద్దుచేయడానికి కారణమైనంత నష్టపరిహారమిచ్చి, ఆ బండను రైతాంగం నెత్తినిరుద్దారు. పైగా చాలా సందర్భాల్లో అనాటి కంటే పన్నుల భారం పెరిగింది

సంస్థానాలను రద్దుచేసినా సంస్థానాధీశులకు పండిత నెహ్రూ అంగీకరించినట్లు ఇంతగా ధారణం ఇచ్చి పోషించినదారు ప్రపంచంలో ఎవరూ లేరు మహాఅయితే నెహ్రూగారే పెల విచ్చినట్లు రు 50లక్షల నుండి 40 లక్షలకుమాత్రం వారిఆదాయాలు తగ్గాయి అదీ భరణానికి సంబంధించినంతవరకే ఇతరత్రా పెనకటికంటె వాళ్ళ ఆస్తులూ, ఆదాయాలూ పెరిగినట్లే అనేక ఉదాహరణలున్నాయి

భాషాప్రయుక్త రాష్ట్రాల విషయమా! ప్రజల రక్తం వీధుల్లో ప్రవహించకుండానో, కొన్ని ప్రాణాలు బలికాకుండానో ప్రభుత్వం తనకు తానుగా ఘనంచిదని గుర్తించిశేసిన విభజనఒక్కటీలేదు. పైగా అది లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని వ్యతిరేకించిన శ్రీ సంజీవ రెడ్డికి 'ఒరిజినాలిటి' ప్రకోపించగా కాంగ్రెసు అధ్యక్షుడుగా ఆకితీర్చుకున్నట్లు మళ్ళీ భాషాప్రయుక్త రాష్ట్రాలనే తెరచాటుగా మాట్లాడారు.

పోతే కనుకాలకు గరిష్ఠ పరిమితులు పెట్టడమా? అని కరిమింగిన వెలగకాయలవలె వెలుపలికి వచ్చాయి.

ప్రభుత్వరంగం ప్రజాస్వామిక పద్ధతిని నిర్వహించబడటంలేదు కార్మికులకు సంబంధించినంతవరకు పరుగులు రంగానికి చెప్పేనీతులను ప్రభుత్వాలే అనుసరించడంలేదు. ఇక కార్మికులకు

కనుక 6-11 సంవత్సరాల మధ్యగల పిల్లలవరకూ అందరినీ స్కూళ్ళలో చేర్చే పథకం పాయం చూపగలనని మాదవ ప్రణాళిక ఇప్పుడు చెబుతోంది. ఇదేనా "అమితాభ్యుదయం?"

"ఆర్థిక వ్యవస్థ అతివేగంతో విస్తృతి పొందడంతో భారీ ఆర్థిక సంక్షోభ వ్యవస్థకు దృఢమైన పునాదులు వేశాం మహోత్కృష్ట ఆశయాలను, ప్రధాన లక్ష్యాలనూ అందుకోవడానికి మహత్తర కృషి జరిపాం" అని అధ్యక్షుడు అపరిమిత ఆనందంపొంది ప్రజలను దాన్ని స్వీకరించమంటున్నారు.

కాని ప్రణాళికా సంఘం చెప్పిందేమిటి? "ఉక్కు, సిమెంటు, బొగ్గు, ఎరువుల ఉత్పత్తుల్లో 60-61 నాటికి ఆశించిన దానికంటె చాలా వెనుకబడ్డాం. దురదృష్టవశాత్తూ ఏవైతే కీలక ప్రాముఖ్యం గలవనుకున్నామో అటువంటి వాటిలోనే కొన్నింట తగ్గాలు జరిగింది మాదవ ప్రణాళిక ప్రారంభానికి అనువరమని అంచనా వేసుకున్న

అతివేగంతో అమితాభ్యుదయ సాధన!

బాగా కాంగ్రెసు అధ్యక్షుడిప్రసంగం అధికారులు ఇచ్చిన అంకెల పట్టికకు, అంచనాలకు కూడా న్యాయం చేయలేదన్నది వాస్తవం విజయాలని చెప్పబడే పౌష్టిక పథ్యాలను కొండంతలుచేసి, బలహీనతలనూ బాధ్యతలనూ కప్పిపుచ్చిన ప్రసంగం అది. "విప్లవాత్మకమైన సంస్కరణలు" "స్పష్టమైనపునాదులు", "అతివేగం"లో, "అమితాభ్యుదయాన్ని సాధించడం వంటి అతిశయోక్తులతో చాకబాకు ప్రచార పద్ధతిలో నడిచింది ఉపన్యాసం

కాంగ్రెసు వ్యవసాయ సంస్కరణ లక్ష్యాల భూసంబంధాల్లో కొన్ని మార్పులు కలిగినా, అవి, ప్రాథమికమైన మార్పులు కావు. పేదలకు అవి ఉపయోగపడలేదు భూస్వాములకు వాటి వల్ల నష్టమేమీ జరగలేదు. మొత్తం మీద "విజయాల మార్పులు గరిష్ఠపరిమితి లక్ష్యాలను ఓడించేందుకే తోడ్పడ్డాయి" అని మాదవ ప్రణాళిక చెప్పింది "అందువల్ల ఒకప్పుడు అనుకున్న దానికంటె చాలా తక్కువే మొత్తంమీద పంపకానికి మిగిలేట్లున్నదని" కూడా చెప్పింది.

తంజావూరులో ఒక్క భూస్వామి

శ్రీ మోటూరు హనుమంతరావు

బిజామీ మార్పులకోసం లక్షరూపాయల స్టాంపులు ఖర్చు పెట్టడం కోయంబత్తూరులో మరొక పెరాతుబిరు 95,000 ఆ. అనేవిధంగా అన్ని చోట్లా వాస్తవంగా పంచవర్ష ప్రణాళిక యీ సమస్యపై జరిగిన పొరపాన్ని చాలా తక్కువ అంచనా వేసింది ఆంధ్రప్రదేశ్ అనుభవం తీసుకుంటే ఒక్క ఎకరమైనా మిగులుతుందా అన్న సందేహం కలగకమానదు. కాగా కాంగ్రెసు అధ్యక్షుడు "విప్లవాత్మకమైన సంస్కరణలు" చేసినట్లూ, 'అనేక రాష్ట్రాల్లో అతి ఖచ్చితంగా అమలు' జరుగుతున్నట్లూ, మిగిలినవి కూడా అందుకుపురోగమిస్తున్నట్లూ చెప్పడం పోస్యాస్పదం.

మనది 12 వ వంతు, అమెరికాది 5 వ వంతు సోషలిజం!

పోతే పారిశ్రామిక రంగంలో ప్రభుత్వ రంగం 84 శాతం వరకూ వచ్చిందని గొప్పగా కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు ఈ లెక్కనుబట్టి 12 వ వంతు సోషలిజం వచ్చియుండాలి అయితే అమెరికాలో యీ శాతం 20 గనక అక్కడున్నది 5 వ వంతు సోషలిజం! నిజానికి ఇదేదీ సోషలిజంకాదు ఇక్కడ జాతీయం చేసిన రిజర్వు బ్యాంకు డైరెక్టర్లలో తాతా, బిర్లా ప్రభృతులున్నారు అలాగే ఎయిర్ ఇండియా కార్పొరేషన్ కు తాతా చైర్మన్ గా వున్నారు లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ నిధులు గుత్తపెట్టుబడిదారులకే పెట్టుబడులుగా ఉపయోగ పడుతున్నాయి. 1949 నుండి 1961 వరకూ ఇండస్ట్రియల్ ఫైనాన్సు కార్పొరేషన్ 289 కంపెనీలకు రు 105 కోట్లు అప్పిచ్చింది. కాని అందులో కోటికి పైగా అప్పు పుచ్చుకున్న 19 కంపెనీలకే దాదాపు రు 82 కోట్లు అట్టింది ఇదిగాక ప్రభుత్వం గుత్తపెట్టుబడిదారులకు వడ్డీలేకుండా యిచ్చిన అప్పులు వున్నాయి తాతా కంపెనీకి తిరిగి ఎప్పుడిచ్చాలో గడువు పెట్టకుండా రు. 10 కోట్లు వడ్డీలేకుండా అప్పిచ్చింది. 6 సంవత్సరాల అయితర్వాత ఇప్పుడు వడ్డీ కడుతోంది కాని వసూలు ఎప్పుడో ఎవరికీ తెలియదు అనేవిధంగా మరో రు 10 కోట్లు ఇండియన్ బిరక్ అండ్ స్టీల్ కంపెనీకి ఇచ్చింది కనుక జాతీయం చేసిన పరిశ్రమలుకూడా గుత్త పెట్టుబడి దారులకు ప్రధానంగా వనరులు సేకరించి పెట్టేందుకై వినియోగపడుతున్నాయి దీనికే జాతీయం కాంగ్రెసు అధ్యక్షుడు తాను మురిసిపోయి ఇతరులను మురిపించ జూస్తున్నది?

సగటు ఆయుఃప్రమాణం 32 సంవత్సరాలనుండి 47 సంవత్సరాలకు పెరిగిందనీ, కనుక ప్రజలు బాగా తిని బలకగలుగుతున్నారనీ శ్రీ నెహ్రూ, సంజీవ రెడ్డి ప్రభృతులు ప్రగల్భాలు పలుకుతున్నారు కాని 20 సంవత్సరాలబాటి కంటే కేరళలో కేవలం తిండి, గుడ్డా తలుపరిసగటున తక్కువగా వున్నట్లు లెక్కలు తేలుపుతున్నాయి.

1956 లో కెయ్యి ఒక్కంటికి 10 మంది చనిపోతే, 1959 లో 11 మంది చొప్పున చనిపోతున్నట్లూ లెక్కలు తేలుపుతున్నాయి కాగా బాగా తిని బలకటం ఎక్కడో ఏమైనా ఆయుః ప్రమాణం పెరగటానికి అది వరకటిలేని ఆధునికమందులూ వచ్చాయి కొన్ని కనీసజాగ్రత్తలు తీసుకోగలిగారికతా పెరిగింది.

అతివేగం! అమితాభ్యుదయం!

విద్యా విషయంలో అమితాభ్యుదయాన్ని సాధించినట్లు అధ్యక్షులు ప్రసంగిస్తున్నారు. కాని రాజ్యాంగ చట్టం అనే శిలచొట్లు పదిసంవత్సరాల్లోగా 6-14 సంవత్సరాల మధ్యగల పిల్లలందరికీ చదువు చెప్పే బాధ్యతను పాలకులు ఏనాడో విస్మరించారు. అందుకు గతవారంలో జయపూర్ లో జరుగబోతున్న విద్యా సలహాసంఘం తన 'విచారాన్ని' కూడా వెల్లడించింది కాగా మాదవ ప్రణాళిక ఆశయకతకూడా అలక్ష్యాన్ని చేతలో చేరు

(శంకర్స్ వీక్లీ)

నడుపుతాయాలు మన ఆర్థికాభివృద్ధికి లేకుండా పోతాయి"

అప్పుడే ప్రారంభమై సంవత్సరం గానవస్తున్న మాదవ ప్రణాళిక ప్రారంభానికి పడని 'దృఢమైన పునాదులు' భవిష్యత్తింతటికీ పడ్డట్లేన్న సంతృప్తిని సంజీవరెడ్డిగారికి కలిగించడమే ఇక్కడి విశేషం.

"గుత్తాధిపత్యం పోకడలులేకుండా ఆర్థిక పురోభివృద్ధిని సాధించడం మన ప్రధాన లక్ష్యం. కొద్దిమంది చేతుల్లో ఆర్థిక శక్తి కేంద్రీకృతం కాకుండా చేయడం మన ముఖ్యాశయం, ఆర్థిక, సాంఘిక వ్యవస్థలో హెచ్చు తగ్గులు లేకుండా అసమానతలనూ, వ్యత్యాసాలనూ తొలగించడం మనకర్తవ్యం" అని ఉపన్యాసం.

నిత్యాచరణ ఇందుకు పూర్తిగా విరుద్ధం. అధికధరలకల్లల, అదనపుపన్నుల కల్లల, పెరుగుతున్న నిరుద్యోగం కల్లల పేదల ఆదాయాలు ఇంకా పడిపోయాయి పన్నుల భారం తగ్గడంవల్ల, లాభాలు పెరగడంవల్ల, ధనం కొద్దిమంది చేతులలో గుట్టలు పడ్డది బ్రిటిష్ పాలకులు మనలను వదిలిపోయినవాటికంటె నేడు వ్యత్యాసాలు విపరీతంగా పెరిగాయి. ఇదీవాస్తవ దృశ్యం. కాగా కాంగ్రెసు అధ్యక్షుడి ఉపన్యాసం ఊసు దంపుడుగాక ఏమవుతుంది?

ఇప్పటికే కాంగ్రెసు పాలకులు పెట్టిన కనుకాల గరిష్ఠ పరిమితి ఉపయోగించిందీలేదు ఇకముందు అధ్యక్షులవారు వాగ్దానం చేసిన బిస్కిట్లలో వారి వ్యక్తిగత ఆదాయాలపై పరిమితి అనట్లుగా కేవలం అంతా లూటీకం పది రూపాయలలోపు తిన్నను రద్దుచేస్తానన్నట్లే ఎన్నికల ముందు ఇదొక నాటకం

రోషమిజం!

ఇదే సోషలిజం అని చిత్రించడం పోస్యాస్పదం. శ్రీ మొరార్జీదేశాయి కూడా సోషలిజం సంకతి చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి కాని ఆయన వదలిన ఆ మాటల్లోనే ఒక రహస్యం కూడా వుంది "సోషలిజం రావాలంటే పేదరికాన్ని మనదేశాన్నుండి పారదోలాలి. ఆ పనిచేయాలంటే మన ప్రణాళికలను అనుసరించాలి." అనుకు జరిగిన ప్రణాళికలు ఎంత సోషలిజాన్నిచ్చాయి? దారిద్ర్యం ఏమేరకుపోయింది? సోషలిజం రావాలంటే ముందు పేదరికం పోవాలి పేదరికం ముందు పోవాలంటే పెట్టుబడిదారులకు లాభాలు బాగా కట్టబెట్టే విధానాన్ని యీ నాడే అనుసరించాలి. అదీవాదం సోషలిజం పేదరికాన్ని పోగొట్టే దుకుగాదు అవసరం పేదరికంపోయి సోషలిజాన్ని తెచ్చిపెట్టాలి ఈవిషయాన్ని ఇంకా విప్పి చెప్పారు మొరార్జీకి ముందున్న ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి. 1957 లో పూర్వి 28 న లోక్ సభలో ఆయనచెప్పిన అక్షర లక్షలు చదవండి

"మేము యీ రోజునికి బాగా సేవ చేశాం. అయితే పేదవాడికి చాలా చెడూ చేశాం కారణం కలవారి ప్రయోజనాలను అసాధారణంగా కాపాడటం, జీవనంపద పెరగాలని కోరుకోకపోవడమూను దొంగమార్కెటుకు దల్లు పోతున్నదని నాకు తెలుసు పన్నులను ఎగవేస్తున్న విషయమూ తెలుసు. మేము చేనరతుగా గణనీయమైన రక్షణ ఇచ్చినందున పెద్దలాభాలు వస్తున్నాయనికూడా నాకు తెలుసు మార్కెటు మోసినంతధరనూ కంపెనీలు వేసుకోవడానికి అనుమతించినందున మన జీవనంలో పాడకంచాడు మాలాగులుసు పీల్చివేస్తున్నామని నాకు తెలుసు. "

ఆయన చెప్పిన మాటలు చాలా స్పష్టంగావున్నా నిజానికి అతనికంటె ఘనుడు ఆచంటనల్లా అన్నట్లు ఆయనను ఈ విషయంలో మాటల్లోగాదు, చేతల్లోనే తలదన్నగల సమర్థుడు శ్రీ మొరార్జీ.

ఆచరణ యీ విధంగా వుండగా, పదిహేనేళ్ల చరిత్ర ఇలా సాగగా, కాంగ్రెసు అధ్యక్షుడు ఎన్నికలముందు చెబుతున్న యీ కబుర్లతో సోషలిజం వస్తుందా? "మంత్రాలకు చింతకాయలు రాలతాయా?"

గ్రామోద్యోగుల సత్యాగ్రహం

బాగా సాగుతున్నదని సంఘాధ్యక్షుని ప్రకటన

యలమంచిలి, జనవరి 6

విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాల్లోని గ్రామోద్యోగులంతా సత్యాగ్రహంలో పాల్గొంటున్నారని ఆంధ్ర ప్రదేశ్ గ్రామోద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ కె. వీరభద్రరావుగారు నేడొక ప్రకటనలో తెలియజేశారు

ప్రకటనలో ఆయన ఇంకా యిలా తెలియజేశారు:

"ఆ రెండు జిల్లాల్లో నేను ఇటీవల పర్యటించాను గ్రామోద్యోగు లంతా పూర్తిగా శాంతియుతంగా సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొంటున్నారు. ప్రజల కెలాంటి ఇబ్బందులూ కూడా కలిగించడం లేదు. యీ సత్యాగ్రహం కేవలం ఏదో జీతంలో కొంత పెంపుదలకు మాత్రమే కాదు.

అది గ్రామోద్యోగుల జీవన గతి స్వయానే కొనసాగే సత్యాగ్రహం.

జాతీయతత్వపోరాటంతో సహా అన్ని కోర్కెలపైన ప్రభుత్వం స్పష్టమయిన ప్రకటనలుచేస్తే తప్ప మా నిర్ణయంలో మార్పురాదు.

బొబ్బిలి, శ్రీకాకుళం తాలూకాల్లో గ్రామోద్యోగులు బహిరంగసభలు పెట్టుకొనరాదంటూ స్థానిక తహసీల్దార్లు బెదరిస్తున్నారు.

బహిరంగ సభలు జరుపుకొంటే గ్రామోద్యోగులకు ప్రజల సైతికంగానూ, ఆర్థికంగానూ సహాయ సహకారాలున్న భయమే ప్రభుత్వాధికార్లకున్నట్లున్నది. బహిరంగ సభలు జరుపుకొనరాదంటూ ఉత్తరువులు ప్రభుత్వమిచ్చినందుకు మమ్మల్నేమీ అనలేకుండా వున్నారు.

ఒకవేళ అలాంటి ఉత్తరువులను అధికార్లు అనుకున్న జరపదలచుకుంటే గ్రామోద్యోగులు ఆ ఉత్తరువులను ప్రతిఘటించి తలపడవస్తుంది" (బి బి)

లను తొలగించడం మనకర్తవ్యం" అని ఉపన్యాసం.

నిత్యాచరణ ఇందుకు పూర్తిగా విరుద్ధం. అధికధరలకల్లల, అదనపుపన్నుల కల్లల, పెరుగుతున్న నిరుద్యోగం కల్లల పేదల ఆదాయాలు ఇంకా పడిపోయాయి పన్నుల భారం తగ్గడంవల్ల, లాభాలు పెరగడంవల్ల, ధనం కొద్దిమంది చేతులలో గుట్టలు పడ్డది బ్రిటిష్ పాలకులు మనలను వదిలిపోయినవాటికంటె నేడు వ్యత్యాసాలు విపరీతంగా పెరిగాయి. ఇదీవాస్తవ దృశ్యం. కాగా కాంగ్రెసు అధ్యక్షుడి ఉపన్యాసం ఊసు దంపుడుగాక ఏమవుతుంది?

ఇప్పటికే కాంగ్రెసు పాలకులు పెట్టిన కనుకాల గరిష్ఠ పరిమితి ఉపయోగించిందీలేదు ఇకముందు అధ్యక్షులవారు వాగ్దానం చేసిన బిస్కిట్లలో వారి వ్యక్తిగత ఆదాయాలపై పరిమితి అనట్లుగా కేవలం అంతా లూటీకం పది రూపాయలలోపు తిన్నను రద్దుచేస్తానన్నట్లే ఎన్నికల ముందు ఇదొక నాటకం

రోషమిజం!

ఇదే సోషలిజం అని చిత్రించడం పోస్యాస్పదం. శ్రీ మొరార్జీదేశాయి కూడా సోషలిజం సంకతి చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి కాని ఆయన వదలిన ఆ మాటల్లోనే ఒక రహస్యం కూడా వుంది "సోషలిజం రావాలంటే పేదరికాన్ని మనదేశాన్నుండి పారదోలాలి. ఆ పనిచేయాలంటే మన ప్రణాళికలను అనుసరించాలి." అనుకు జరిగిన ప్రణాళికలు ఎంత సోషలిజాన్నిచ్చాయి? దారిద్ర్యం ఏమేరకుపోయింది? సోషలిజం రావాలంటే ముందు పేదరికం పోవాలి పేదరికం ముందు పోవాలంటే పెట్టుబడిదారులకు లాభాలు బాగా కట్టబెట్టే విధానాన్ని యీ నాడే అనుసరించాలి. అదీవాదం సోషలిజం పేదరికాన్ని పోగొట్టే దుకుగాదు అవసరం పేదరికంపోయి సోషలిజాన్ని తెచ్చిపెట్టాలి ఈవిషయాన్ని ఇంకా విప్పి చెప్పారు మొరార్జీకి ముందున్న ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి. 1957 లో పూర్వి 28 న లోక్ సభలో ఆయనచెప్పిన అక్షర లక్షలు చదవండి

